

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news



విలేకరులు కావలెను

పెన్ సాక్షి...న్యూస్ ఛానెల్,మరియు టుడే పల్లెసాక్షి తెలుగు దిన పత్రికకు విలేకరులు కావలెను...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో వెలువబడుతున్న జిల్లా (స్టాపర్లు) (బ్యూరోలు) నియోజకవర్గం,మరియు మండల కేంద్రంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును...

వి. లింగమూర్తి
ఎడిటర్ , కర్నూలు జిల్లా
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
సెల్...9000367833
సెల్...8074937223



PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 3 సంచిక : 316 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శుక్రవారం 04-04-2025



## మంత్రులు, ఎమ్మెల్యేలు 'పల్లె నిద్ర'..

# చేయాలి

### సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి
- ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి
- రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగో వంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదు
- ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మరోవైపు రుషికొండ ప్యాలెస్‌పై మంత్రులతో సీఎం చర్చ
- జగన్ హయాంలో నిర్మించిన భవనాలను ఏం చేయాలన్నదానిపై చర్చలు
- పాస్టర్ ప్రవీణ్ మృతిని వ్యవహారంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోంది
- సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోంది
- ప్రవీణ్ మృతి కేసు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి
- అప్రమత్తంగా లేకుంటే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి తరహాలో అన్నీ మనపైనే వేస్తారు
- సోషల్ మీడియా పోస్టులను వక్రీకరించి చెడు సందేశాలు వ్యాప్తి చేస్తున్నారు
- అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడతాం : సీఎం చంద్రబాబు

2లో



**అమరావతి :** ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో 'పల్లె నిద్ర' చేయాలని దిశానిర్దేశం చేశారు. నెలలో నాలుగురోజులపాటు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నాలుగో వంతు కూడా పొరుగు రాష్ట్రాల్లో అమలు కావడం లేదని చెప్పారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. మరోవైపు రుషికొండ ప్యాలెస్‌పై మంత్రులతో సీఎం చర్చించారు. జగన్ హయాంలో నిర్మించిన భవనాలను ఏం చేయాలన్నదానిపై చర్చించారు. మొదట మంత్రులంతా ఆ ప్యాలెస్‌ను సందర్శించాలన్నారు. ఆ తర్వాత ఏం చేద్దామనే అంశంపై అభిప్రాయాలు చెప్పాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిని వ్యవహారంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వైకాపా వ్యవహరిస్తోందని సీఎం మండిపడ్డారు. సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందని చెప్పారు. "ప్రవీణ్ మృతి కేసు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. అప్రమత్తంగా లేకుంటే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి తరహాలో అన్నీ మనపైనే వేస్తారు. చేసిన మంచి చెప్పుకోవడానికి



### కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారం.. సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను

## పాటించాలి: కిషన్ రెడ్డి

కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రార్ స్పాట్‌కి వెళ్లి రిపోర్ట్ అందించారని.. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. పర్యావరణ, ఫారెస్ట్ అనుమతులు తీసుకున్నారా.. అత్యవసరంగా ఎందుకు పనులు చేపట్టారని ప్రశ్నించింది.

కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్ట్రార్ స్పాట్‌కి వెళ్లి రిపోర్ట్ అందించారని.. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు ప్రభుత్వ చర్యలు నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. పర్యావరణ, ఫారెస్ట్ అనుమతులు తీసుకున్నారా.. అత్యవసరంగా ఎందుకు పనులు చేపట్టారని ప్రశ్నించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని తెలంగాణ సీఎస్‌ను ఆదేశించింది. ఏదైనా ఉల్లంఘన జరిగితే సీఎస్‌దే బాధ్యత అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒక్క రోజులో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని.. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని సుప్రీం ఆదేశించింది. వీటన్నింటిపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 16కి

..2వ పేజీలో



### పదో తరగతి విద్యార్థులకు

## అలర్ట్..!!

**ఫలితాలు వచ్చేది అప్పుడేనట..**

పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి.. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంటుంది.. కాగా.. తెలంగాణలో మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2తో ముగిశాయి.

2లో

## బెల్టు షాపులపై కొరడా ఝుళిపించాల్సిందే



- నాటు సారా రహిత రాష్ట్రంగా ఏపీని మారుద్దామని పిలుపు
- నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థపై దృష్టి సారించాలి
- ఎక్సైజ్ శాఖ అధికారులతో గురువారం మంత్రి రవీంద్ర కీలక సమీక్ష
- నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తుల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు
- నూతన డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఎమ్మార్పీ ఉల్లంఘనలపైనా మంత్రి రవీంద్ర కీలక ఆదేశాలు జారీ
- మే 1 నాటికి కృష్ణా జిల్లాను నాటుసారా రహిత రాష్ట్రంగా మారుస్తా..
- టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తాం
- నీరా సొసైటీల ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలి : మంత్రి కొల్లు రవీంద్ర

..2వ పేజీలో

### వివేకా హత్య కేసు.. వైఎస్ షర్మిల

## కీలక వ్యాఖ్యలు

- వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారు
- వివేకా కుమార్తె సునీతకు ఇద్దరు పిల్లలున్నారు.. ఆమె ప్రాణాలకు రక్షణ లేదు
- ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉంది
- ఇటీవల నాకు తెలిసిన విషయాలు నన్ను ఆలోచింపజేస్తున్నాయి
- అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వ అఫిడవిట్‌లో పలు అంశాలు ఉన్నాయి
- విచారణ అధికారులను ఆయన పిలిపించుకొని బెదిరించారని అఫిడవిట్‌లో ఉంది
- తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాష్ సంతకాలు చేయించినట్లుగా ఉంది
- అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగడం లేదు
- సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా.. బెయిల్ రద్దు చేయట్లేదు..
- వివేకాను సునీత, ఆమె భర్త చంపించారని తప్పుడు రిపోర్టు ఇచ్చారు
- హత్య జరిగిన సమయంలో ఘటనాస్థలిలో ఉన్నది అవినాష్ రెడ్డే"

2లో

**విజయవాడ:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్‌పై ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. "వివేకా కుమార్తె సునీతకు ఇద్దరు పిల్లలున్నారు. ఆమె ప్రాణాలకు రక్షణ లేదు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉంది. ఇటీవల నాకు తెలిసిన విషయాలు నన్ను



ఆలోచింపజేస్తున్నాయి. అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వ

### జేసీబీ పాలన పోయి.. పేదలకు పట్టాలిచ్చే...

# ప్రభుత్వం వచ్చింది..!!

రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందజేసినట్లు గుర్తుచేశారు.

### 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమానికి ఆయన శ్రీకారం

- గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు తొలి శాశ్వత ఇంటి పట్టా అందజేత
- రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషం
- అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందజేసినట్లు గుర్తుచేశారు
- స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నాం
- మంత్రివర్గం సమావేశంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తాం
- అంతిమంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యం
- రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చింది
- 1994లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారు...
- ఇవాళ ఐటీ రంగంలో హైదరాబాద్‌లో ఎంత మంది పని చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాం
- "రెడ్‌బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముంది?
- చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్‌బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా...
- రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేడ్కర్ రాజ్యాంగం అమలవుతోంది
- రెడ్‌బుక్ దెబ్బకి ఒకరికి గుండె పోటు వస్తే మరొకరు చెయ్యి విరగ్గొట్టుకున్నారు
- సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారు?
- వైకాపా కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి నారా లోకేశ్

2లో

**మంగళగిరి:** రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమానికి



ఆయన శ్రీకారం చుట్టారు. గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు తొలి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందజేసినట్లు గుర్తుచేశారు. స్వచ్ఛతలో మంగళగిరి

పల్లె సాక్షి
pallesakshi2022@gmail.com
శుక్రవారం 04 ఏప్రిల్, 2025

# జేసీబీ పాలన పోయి.. పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చింది

**(మొదటిపేజి తరువాయి)** దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల మంత్రివర్గం సమావేశంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. అంతిమంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని తెలిపారు. రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు. విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉందని వ్యాఖ్యానించారు. 1994లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఇవాళ ఐటీ రంగంలో హైదరాబాద్‌లో ఎంత మంది పని చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నామన్నారు. "రెడ్‌బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముంది? చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్‌బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా. ఇప్పుడు పోలీసులు



చట్ట ప్రకారం పనిచేస్తున్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోంది. రెడ్‌బుక్ దెబ్బకి ఒకరికి గుండె పోటు వస్తే మరొకరు చెయ్యి విరగ్గొట్టుకున్నారు. వైకాపా కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో ఆ పార్టీ నేతలు ఆరితేరారు. అందుకే పాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైకాపా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారు?" అని లోకేశ్ ప్రశ్నించారు.

## భారీ వర్షం ధాటికి పెచ్చులూడిన చార్మినార్

**భాగ్యలక్ష్మి ఆలయం వైపు పడిన పెచ్చులు**

**హైదరాబాద్‌లో గురువారం వర్షం దంచికొట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. చార్మినార్ ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. వర్ష ప్రభావం కారణంగా చారిత్రక కట్టడం చార్మినార్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. భాగ్యలక్ష్మి దేవాలయం వైపున ఉన్న మినార్‌లో పై కప్పు నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ దృశ్యాలు...**



హైదరాబాద్‌లో గురువారం వర్షం దంచికొట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. చార్మినార్ ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. వర్ష ప్రభావం కారణంగా చారిత్రక కట్టడం చార్మినార్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. భాగ్యలక్ష్మి దేవాలయం వైపున ఉన్న మినార్‌లో పై కప్పు నుంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలో కూడా భారీ వర్షాల నేపథ్యంలో ఇదే మినార్ పైభాగం నుంచి పెచ్చులు ఊడిపడిన విషయాన్ని స్థానికులు గుర్తు చేస్తున్నారు. చార్మినార్ కు నాలుగు మినార్‌లు ఉండగా, వాటిలో ఓ మినార్‌కు పగుళ్లు ఏర్పడ్డాయి. గతంలో ఒక మినార్ పెచ్చులు ఊడి నేలపై పడిపోయాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు కట్టడాన్ని పరిశీలించారు. అనంతరం మరమ్మతు చర్యలు చేపట్టారు. గోల్కొండ పాలకుడు మొహమ్మద్ కులీ కుతుబ్ షా 1591లో చార్మినార్ ను నిర్మించారు. క్రీస్తుశకం 1591లో ప్లేగు వ్యాధి నివారణకు గుర్తుగా ఈ కట్టడాన్ని నిర్మించినట్లుగా చెబుతారు. చార్మినార్‌కి ఇలా పెచ్చులూడటం ఇదే తొలిసారి కాదు. గత 20-30 సంవత్సరాల్లో అనేకసార్లు చార్మినార్ నుంచి పెచ్చులు ఊడి పడ్డాయి. నిజానికి చార్మినార్ ప్రధాన కట్టడానికి సమస్య లేకపోయినా, చుట్టూ ఉండే సున్నపు మిశ్రమంతో చేసిన అదనపు నిర్మాణాలు కొంత కాలంగా దెబ్బతింటూ వస్తున్నాయి. భారత పురావస్తు శాఖ దీనికి మరమ్మతులు చేపడుతూనే ఉంది. అయితే తాజాగా కురిసిన భారీ వర్షానికి పెచ్చులు ఊడిపడటం మరింత ఆందోళన రేకెత్తిస్తోంది.

## వివేకా హత్య కేసు.. వైఎస్ షర్మిల
# కీలక వ్యాఖ్యలు


**(మొదటిపేజి తరువాయి)** అఫిడవిట్‌లో పలు అంశాలు ఉన్నాయి. విచా రణ అధికారులను ఆయన పిలిపించు కొని బెదిరించారని అఫిడవిట్‌లో ఉంది. తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవి నాష్ సంతకాలు చేయించినట్లుగా ఉంది. అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగడం లేదు. సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా.. బెయిల్ రద్దు చేయట్లేదు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించారని తప్పుడు రిపోర్టు ఇచ్చారు. హత్య జరిగిన సమయంలో ఘటనాస్థలిలో ఉన్నది అవినాష్ రెడ్డే" అని వైఎస్ షర్మిల అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అలర్ట్..!!

**ఫలితాలు వచ్చేది అప్పుడేనట..**

**పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి.. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంటుంది.. కాగా.. తెలంగాణలో మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2తో ముగిశాయి.**

పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి.. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు




తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంటుంది.. కాగా.. తెలంగాణలో మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 (బుధవారం)తో ముగిశాయి. మొత్తం 2,650 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించగా.. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలుస్తోంది.. పలు ప్రాంతాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనలు మినహా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో.. తెలంగాణ ఎస్సెస్సీ బోర్డు మురీల్యాంకనం నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ ఏప్రిల్ 7 నుండి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 శిబిరాల్లో సమాధాన పత్రాల స్పాట్ మూల్యాంకనాన్ని నిర్వహించనుంది. దీని తర్వాత ఫలితాలు వెలువడనున్నాయి.. మూల్యాంకనం పూర్తవ్వడానికి దాదాపు 20 రోజులు పడుతుంది. ఆ తర్వాత ఫలితాలను వెల్లడించనున్నారు. అయితే.. పరీక్ష ముగిసిన ఒక నెలలోపు ఫలితాలను వెల్లడించినట్లు ఒక సీనియర్ అధికారి తెలిపారు. టెన్త్ పరీక్షలు పూర్తికావటంతో ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అయితే, టెన్త్ ఫలితాలు ఏప్రిల్ చివరి వారంలో లేదా మే నెలలో వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం.. తెలంగాణ టెన్త్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ https://www.bse.telangana.gov.in లో తనిఖీ చేసుకోవచ్చు. ఈసారి రాష్ట్ర ప్రభుత్వం గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసి విద్యార్థులకు మార్కులు కేటాయిస్తుంది. ఎక్స్‌టర్నల్ పరీక్షలకు 80 మార్కులు, ఇంటర్నల్ పరీక్షలకు 20 మార్కులు కేటాయించారు. ప్రస్తుతం.. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయని.. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

# చంద్రబాబు సర్కార్ సంచలన నిర్ణయం..

**పల్లె వెలుగు స్వర్ణగ్రామం కార్యక్రమానికి శ్రీకారం..**

**గ్రామ బాటే.. అభివృద్ధికి రాచబాట అంటూ ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది. దీంతో పాటు మరికొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకుంది చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం..**

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం సమావేశమైన ఏపీ కేబినెట్.. పలు కీలక



అంశాలకు ఆమోదం తెలిపింది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పల్లె వెలుగు స్వర్ణగ్రామం పేరుతో పల్లెకు పోదాం ఛలో ఛలో అంటోంది ఏపీ ప్రభుత్వం. 2 రాత్రులు, 3 పగళ్లు IASలు ప్రజలతో మమేకమవ్వాలి. ప్రజాప్రతినిధులు కూడా నెలకు 4 రోజులు పల్లె నిద్ర చేసి పల్లెల్లో సమస్యలు పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం.. ప్రజాప్రతినిధులతోపాటు.. ముఖ్యకార్యదర్శులు కూడా పల్లెనిద్రలో పాల్గొని.. పలు సమస్యలు పరిష్కరించడం, అలాగే అభివృద్ధికి రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించనున్నారు.

**రూ.710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ...** త్రీ స్టార్, ఆ పైబడిన హెూటళ్లకు బార్ లైసెన్స్ ఫీజును కూడా భారీగా తగ్గించింది. గతంలో ఈ ఫీజు 65లక్షలు ఉంటే.. ఇప్పుడు 25 లక్షలకు తగ్గించింది. 710కోట్ల రూపాయల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చింది. నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కేంద్రం సహకారంతో బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించబోతోంది ఏపీ ప్రభుత్వం.

**నోడల్ ఏజెన్సీగా డ్రోన్ కార్పొరేషన్..** ఇప్పటివరకూ స్టేట్ ఫైబర్‌నెట్‌లో భాగంగా ఉన్న డ్రోన్ కార్పొరేషన్‌ను విడదీసింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది.

**మరో ప్రైవేట్ పోర్ట్...** మరోవైపు అనకాపల్లిలోని డీ.ఎల్.పురం దగ్గర మరో ప్రైవేట్ పోర్ట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం ఈ పోర్ట్‌ను ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో 55వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్న ఆర్సెలార్ మిట్టల్.. 2029నాటికి స్టీల్ ఉత్పత్తి ప్రారంభించనుంది.

## మంత్రులు, ఎమ్మెల్యేలు 'పల్లె నిద్ర' చేయాలి

**(మొదటిపేజి తరువాయి)** ఇబ్బందులు పడుతుంటే.. లేని నిందలు వేసేందుకు కుట్ర చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులను వక్రీకరించి చెడు సందేశాలు వ్యాప్తి చేస్తున్నారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడతాం"అని చంద్రబాబు పేర్కొన్నారు.

# బెల్టు షాపులపై కొరడా ఝుళిపించాల్సిందే

**నాటు సారా రహిత రాష్ట్రంగా ఏపీని మారుద్దామని పిలుపు**

**నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థపై దృష్టి సారించాలి**

**ఎక్సైజ్ శాఖ అధికారులతో గురువారం మంత్రి రవీంద్ర కీలక సమీక్ష**

**నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తుల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు**

**నూతన డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**ఎమ్మార్పీ ఉల్లంఘనలపైనా మంత్రి రవీంద్ర కీలక ఆదేశాలు జారీ**

**మే 1 నాటికి కృష్ణా జిల్లాను నాటుసారా రహిత రాష్ట్రంగా మారుస్తా..**

**టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తాం**

**నీరా సొసైటీల ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలి**

**: మంత్రి కొల్లు రవీంద్ర**



**అమరావతి:** బెల్టు షాపులపై కొరడా ఝుళిపించాల్సిందేనని ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. నాటు సారా రహిత రాష్ట్రంగా ఏపీని మారుద్దామని పిలుపునిచ్చారు. నూతన ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో గురువారం మంత్రి రవీంద్ర కీలక సమీక్ష నిర్వహించారు. నీరా సొసైటీలు, తాటి ఉత్పత్తుల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి వివరించారు. నూతన డిపోల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. డీ అడిక్షన్ కేంద్రాలు, నూతన బ్రాండ్ల పరిచయం, ఎమ్మార్పీ ఉల్లంఘనలపైనా మంత్రి రవీంద్ర కీలక ఆదేశాలు జారీ చేశారు. " మే 1 నాటికి కృష్ణా జిల్లాను నాటుసారా రహిత రాష్ట్రంగా మారుస్తా. టెక్కలి, గుడివాడ, రాయచోటిలో మద్యం డిపోలు ఏర్పాటు చేస్తాం. నీరా సొసైటీల ఏర్పాటుపై పొరుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలి. మైక్రో బ్రేవరీ పాలసీ సిద్ధం చేయాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ నెల 9న తిరుపతిలో రాష్ట్రస్థాయి ఎక్సైజ్ అధికారుల సమీక్ష, 10న అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో మద్యం డిపోల ఆవిష్కరణ చేయనున్నట్లు మంత్రి వివరించారు.

## కంచ గచ్చిబౌలిలోని భూముల వ్యవహారం..
## సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాలను
# పాటించాలి: కిషన్ రెడ్డి

**(మొదటిపేజి తరువాయి)**

వాయిదా వేసింది. కాగా.. సుప్రీంకోర్టు ఆదేశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల పచ్చదనాన్ని కాపాడటంపై తక్షణ స్టే మంజూరు చేయడం, సకాలంలో జోక్యం చేసుకున్నందుకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. 2016 నుంచి IUCN (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్) రెడ్ లిస్ట్ కింద వర్గీకరించిన స్టార్ తాబేలుతో సహా గొప్ప జీవవైవిధ్యం ఉన్న ఈ ప్రాంతంలోని అనేక జంతు, వృక్ష జాతుల రక్షణలో ఇది మొదటి అడుగు.. సుప్రీం కోర్టు ఉదయం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వు ఉన్నప్పటికీ, కంచ గచ్చిబౌలి ప్రాంతంలో సుప్రీంకోర్టు ఆదేశానికి విరుద్ధంగా చెట్ల నరికివేతతో సహా భారీ కార్యకలాపాలు ఇప్పటికీ చేపట్టడం దురదృష్టకరం.. అంటూ కిషన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక ద్వారా కోర్టు స్వయంగా చూసిన దాని ప్రకారం.. గత 3 రోజులుగా దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో అనేక చెట్లు నరికివేశారు.. పెద్ద సంఖ్యలో యంత్రాలను మోహరించి దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో కార్యకలాపాలు చేస్తున్న దృశ్యం కనిపించింది. ఆ ప్రాంగణంలో నెమళ్ళు %-% జింకలు కనిపించినందున, కోర్టు సుమోటో రిట్ పిటిషన్‌ను నమోదు చేయడం సముచితమని భావించింది.. దీని ద్వారా ఈ క్రింది ప్రశ్నలపై సమాధానం దాఖలు చేయాలని తెలంగాణ ప్రధాన కార్యదర్శిని ఆదేశించిందని.. దీనికి సంబంధించిన వివరాలను కిషన్ రెడ్డి ప్రకటనలో వివరించారు. 1. ఆరోపించిన అటవీ ప్రాంతం నుండి చెట్ల తొలగింపుతో సహా విధ్వంసక కార్యకలాపాలను చేపట్టాల్సిన అత్యవసర పరిస్థితి 2. అటువంటి కార్యకలాపాల కోసం, రాష్ట్రం పర్యావరణ ప్రభావ అంచనా ధృవీకరణ పత్రాన్ని ఎంచుకున్నదా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకున్నదా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకున్నదా. 3. అటవీ అధికారుల నుండి లేదా మరే ఇతర అధికారుల నుండి అవసరమైన అనుమతిని ఎంచుకున్నదా లేదా అనే దానిపై నిర్ణయం తీసుకున్నదా. 4. నరికివేయబడిన చెట్లకు సంబంధించి రాష్ట్రం తీసుకోవలసిన తదుపరి చర్యలు

సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు రాష్ట్రం ఇప్పటికే ఉన్న చెట్ల రక్షణ తప్ప మరే విధమైన కార్యకలాపాలను చేపట్టకూడదని స్పష్టంగా పేర్కొంది.. ఆ ఆదేశాన్ని నిజమైన స్ఫూర్తితో పాటించకపోతే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తారని.. వారిపై చర్యలు తీసుకుంటారని పేర్కొంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యక్తిగత అహాన్ని పక్కనపెట్టి సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించాలని అభ్యర్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ పర్యావరణ వ్యతిరేక చర్యకు నిరసన తెలిపినందుకు అరెస్టు చేసినా లేదా చట్టవిరుద్ధంగా నిర్బంధించబడిన వారందరినీ విడుదల చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ఏప్రిల్ 7 వరకు చెట్లు కొట్టేయవద్దు: హైకోర్టు**

మరోవైపు, కంచ గచ్చిబౌలి భూముల్లో ఈ నెల 7 వరకు చెట్లు కొట్టేయవద్దని హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 7కు వాయిదా వేసింది. కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. చెట్ల కొట్టివేత కొనసాగుతోందని పిటిషనర్ తరపు లాయర్ కోర్టుకు ఆధారాలు సమర్పించారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే.. కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇస్తుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## భోగాపురంలో రెవెన్యూ దస్త్రాల
# ట్యాంపరింగ్..

**కలెక్టర్ ఆగ్రహం**

**భోగాపురం:** రెవెన్యూ దస్త్రాలు తనిఖీ చేస్తున్న క్రమంలో రికార్డుల ట్యాంపరింగ్ వెలుగులోకి వచ్చింది. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో రెవెన్యూ దస్త్రాలను కలెక్టర్ అంబేద్కర్ గురువారం పరిశీలించారు. ఎఫ్‌సీవో రికార్డుల్లో కవులవాడకు సంబంధించినవి ట్యాంపరింగ్ జరిగినట్లు గుర్తించారు. సర్వే నెం.128కి చెందిన వివరాలతో 2 పేజీల ట్యాంపరింగ్ జరిగినట్లు తెలుసుకున్నారు. తొలగించిన 2 పేజీల స్థానంలో కొత్త పేజీలు పెట్టి.. రికార్డుల్లో వివరాలను మార్చినట్లు నిర్ధరించారు. వివరాలు మార్చి.. డీ పట్టాలు జారీ చేసినట్లు గుర్తించిన అంబేద్కర్.. రెవెన్యూ దస్త్రాల ట్యాంపరింగ్‌పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసి.. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ వెంటనే పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అనంతపురం, ఏప్రిల్ 03 :(పల్లె సాక్షి న్యూస్)** ప్రభుత్వం 117 జీవోను ఉపసంహరించుకున్న నేపథ్యంలో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్లో మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాలలు పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై పూర్తిస్థాయి సమీక్షను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయరాదని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సశాస్త్రీయంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి అవగాహనతో, అప్రమత్తతతో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో రేపటిలోగా పాఠశాలలను ఖరారు చేయాలని సూచించారు. ఇప్పటికే 93 శాతం పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ ప్రక్రియలో ఎంఈవోలు విద్యాశాఖ అధికారులు చక్కగా




పనిచేశారని అభినందించారు. మిగిలిన ఏడు శాతం పూర్తికాని పాఠశాలల విషయంలో స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించి సామరస్యంగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, ఎంఈఓలతో సమీక్ష నిర్వహించగా, అంగన్వాడీలలో చదువుతున్న ప్రీ ప్రైమరీ 1, ప్రీ ప్రైమరీ 2 పిల్లలు ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే ఒకటో తరగతిలో చేరేలాగా సమన్వయ పరచుకొని తల్లిదండ్రులను ప్రేరేపించి 100 శాతం అడ్మిషన్లు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శ్రీమతి శైలజ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి, సమగ్ర శిక్ష సీఎంవో గోపాలకృష్ణ, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజున సందర్భంగా అన్నదానం

**జగ్గయ్యపేట (పల్లె సాక్షి న్యూస్) :** స్థానిక శ్రీ వాసవి సేవా సమితి వారి అధ్వర్యంలో జగ్గయ్యపేట స్టీల్ కోట్లల సెంటర్ నందు ఏర్పాటు చేసిన 100రోజుల చలివేంద్రములో



కీ శే అత్తులూరి వెంకట అప్పారావు మనవడు అత్తులూరి వెంకట విశ్వనాథ్ ,కావ్యల కుమారుడు చిరంజీవి వెంకట మెరీక్షిత్ పుట్టినరోజు సందర్భంగా గురువారం అన్నప్ర సాదం వితరణ చేశారు. శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరినరసింహా రావు,జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శి కోశాధికారులు యన్నాకుల రాంబాబు, పెనుగొండ రామకృష్ణ, కంభంపాటి రవికుమార్, ఏపిఎంపిఏ జగ్గయ్యపేట నియోజకవర్గం అధ్యక్షులు కాకరపర్తి వెంకట రమేష్, వాసవి క్లబ్ ప్రతినిధులు కర్లపాటి వెంకటేశ్వర్లు ( కొండ), రాయపూడి శ్రీకాంత్ చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ చేశారు, వాసవి సేవా సమితి కమిటీల సభ్యులు మరియు మిత్రులు పాల్గొన్నారు .

## ఉరుముల మెరుపుల వర్షానికి...

# స్పృహ కోల్పోయారు

**సి.బెలగల్ (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** మండలంలో బుధవారం మధ్యాహ్నం గాలుల,ఉరుముల,మెరుపుల వర్షానికి తల దాచుకోవడానికి స్థానిక ఎనగండ్ల క్రాస్ రోడ్డు







దగ్గర ఉన్న బస్టాండ్ లోకి దాదాపుగా 60 మంది ప్రజలు ఉన్నారు. అయితే వర్షం ఎక్కువ కావడంతో ఉరుములు మెరుపులు, పిడుగులతో భారీ వర్షం కురిసిన సంగతి తెలిసిందే అకస్మాత్తుగా బస్టాండ్ సమీపంలో మెరుపులు పడగా మెరుపులకు బస్టాండ్ లో ఉన్న సి.బెళగల్ మండలంలో ఉపాధి హామీ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ సుధాకర్ యనగండ్ల గ్రామానికి చెందిన స్కూల్ కమిటీ చైర్మన్ రాఘవేంద్ర బిజినెస్ కరస్పాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న దేవవరం అనుగొండ గ్రామానికి చెందిన లక్ష్మన్న, తదితరులకు ఉరుములు పడగ శాఖకు గురయ్యారు దాదాపుగా స్పృహ కోల్పోయారు విషయం తెలుసుకున్న మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రానేమ్మ, ఎమ్మార్వో పురుషోత్తముడు, ఏపీవో రామన్న, సి.బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి, తదితర మండల స్థాయి అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వ్యక్తులను మండల టిడిపి నాయకులు పోలకల్ తిమ్మప్ప కారులో కర్నూల్ ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ కు తరలించగా మార్గమధ్యంలో సల్కాపురం గ్రామంలో అంబులెన్స్ రాగా అంబులెన్స్ లోకి గాయపడిన వారిని అంబులెన్స్ లో తరలించారు. చికిత్స నిమిత్తం హాస్పిటల్ లో చేరి చికిత్స తీసుకుంటున్నారు. కోసమేరుపు ఏమిటి అంటే మండలంలో దాదాపుగా మూడు అంబులెన్స్ లో అందుబాటులో ఉండగా అంబులెన్స్‌కు ఫోన్ చేయగా ఎవరు కూడా లిఫ్ట్ చేయకపోవడం ఒక్క అంబులెన్స్ కూడా రాకపోవడంతో కర్నూలు నుండి అంబులెన్స్ రావడం ఒక విశేషం..

## సన్న బియ్యంతో నిరుపేదల

# ఇంట్లో ఆనందం

### జగ్గుతండలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**మహబూబాబాద్ (పల్లె సాక్షి న్యూస్) :**రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేయడంతో నిరుపేదల ఇంట్లో ఆనందం కలుగుతుందని సొసైటీ





చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. గురువారం బయ్యారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న నిరుపేదలకు సన్న బియ్యం పథకాన్ని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని జగ్గుతండ గ్రామంలో పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న బియ్యం శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి,రేషన్ షాపులు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని,దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదే.పండుగనాడే కాదు..పేదలు ప్రతిరోజూ సన్న బియ్యం తినాలన్న సంకల్పంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ,వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ పథకాలను ఇప్పటికే ప్రారంభించాం.ప్రతినెల రేషన్ కార్డుల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కొత్త రేషన్ దరఖాస్తు చేసుకున్న వారికీ ఈనెల చివరి వరకు కొత్త రేషన్ కార్డులను వారికి అందజేయడం జరుగుతుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి జరుగుతుంది, ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ లు పెట్టుకోవచ్చు,సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి తమ్మిశెట్టి వెంకటపతి,మంద నాగరాజు,గుంజ వీరస్వామి,కొండపల్లి లక్ష్మి,ఎల్లవుల మల్లయ్య,పగడాల శ్రీను, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# 10 మంది పై 307 కెసు నమోదు

**పెనుకొండ (పల్లె సాక్షి న్యూస్)** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి పరిధిలోని గురువారం పోలేపల్లి లో వివాహిత లలిత (36) పై అదే గ్రామానికి చెందిన ఏడు మంది పురుషులు ముగ్గురు మహిళలు దాడి చేసారని మహిళల పై హత్యాయత్నం చేసారని బాధిత మహిళ ఫిర్యాదు మేరకు పది మంది పై కేసు నమోదు చేసామని 307 సెక్షన్లు పెట్టామని మహిళల పట్ల ఎవరైన అసభ్యంగా ప్రవర్తించిన వారిని ఇబ్బందులకు గురి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ బాబు హెచ్చరించారు,

## యోగివేమన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన

# కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామి



**గాండ్లపెంట (పల్లె సాక్షి న్యూస్)** : గాండ్లపెంట మండలం కటారుపల్లిలో జరిగే శ్రీ యోగివేమన బ్రహ్మోత్సవాలను ఏర్పాట్లను కదిరి డిఎస్పి శివ నారాయణ స్వామి రూరల్ సీఐ నాగేంద్ర ఎస్సై వలీమా భాషా పరిశీలించారు పీఠధిపతులు నందవేమారెడ్డితో మాట్లాడి ఏర్పాట్ల వివరాలు తెలుసుకున్నారు డిఎస్పి శివనారాయణ స్వామి మాట్లాడుతూ తమ తరుపున అవసరమైన భద్రత ఏర్పాటును అందిస్తామన్నారు బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలన్నారు

## గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి

# కొలుసు పార్ధసారథి పర్యటన

### హౌసింగ్ కాలనీలను పరిశీలించి సమీక్ష చేయనున్న మంత్రి



**నెల్లూరు (పల్లె సాక్షి న్యూస్) :** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం లోని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసానికి మంత్రి పార్థసారథి చేరుకుంటారు. అనంతరం 9.30 గంటలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి తో కలిసి తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోని హౌసింగ్ లేఅవుట్ ను మంత్రి పరిశీలించి లబ్ధిదారులతో మమేకమవుతారు. ఉదయం 11:30 గంటలకు మంత్రి పార్థసారథి పొదలకూరు చేరుకుంటారు. పొదలకూరులో హౌసింగ్ లేఅవుట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడతారు. మధ్యాహ్నం ఒంటిగంటకు నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సమావేశం అనంతరం నెల్లూరు సంతపేట లోని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకుని సాయంత్రం 6 గంటలకు తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొని మహర్షి మహేష్ యోజీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అక్కడి నుంచి రాత్రి 9 గంటలకు తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు చేరుకుని హైదరాబాద్ కు వెళతారు.

## ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో...

# 1 కోటి 20 లక్షల పనిదినాలు కల్పించనున్నాం

### రూ.375 కోట్లను వేతనాల రూపంలో చెల్లించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం

**2024-25 లో జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, రూ. 287.01 కోట్లను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించాం**

**ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలి : ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం, ఏప్రిల్ 03 :(పల్లె సాక్షి న్యూస్)** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 2024-25వ ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సాధించిన ప్రగతి మరియు 2025-26వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విజయవంతంగా అమలు చేయడం ద్వారా మరియు కూలీలకు ఉపాధి, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిర ఆస్తుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం మౌళిక సదుపాయాల కల్పన మరియు సుస్థిరమైన ఆస్తుల ఏర్పాటుకు ఒక వరంలాంటిదన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతికి సంబంధించి జిల్లాలో 2.12 లక్షల కుటుంబాలకు 109.25 లక్షల పనిదినాలు కల్పించి, 287.01 కోట్ల రూపాయలను వేతనాల రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ మరియు సంరక్షణ పనుల కింద 238 చెరువుల యందు పూడిక తీత పనులు, 575 సేద్యపు నీటి కుంటలు, 1,276 కొండల యందు నీటి నిల్వ కందకాలు, 2,347 డగ్ అవుట్ పాండ్స్, 374 పంట కాలువలలో పూడిక తీత పనులు చేపట్టామన్నారు. మౌలిక వసతులకు సంబంధించి 194.57 కిలోమీటర్ల సిసి రోడ్లను 73 కోట్ల 86 లక్షల 18 వేల రూపాయలతో, 10.39 కిలోమీటర్ల బిటి రోడ్లను 4 కోట్ల 85 లక్షల 60 వేల రూపాయలతో, 7.25 కిలోమీటర్ల సిసి డ్రైన్స్ ను మూడు కోట్ల 93 లక్షల 60 వేల రూపాయలతో, 1,437 పశువుల షెడ్లను 29 కోట్ల 16 లక్షల 90 వేల రూపాయలతో చేపట్టడం జరిగిందని తెలిపారు. పశువుల షెడ్లకు సంబంధించి రాష్ట్రంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో గత సంవత్సరం పూర్తి చేసిన నీటి నిల్వ మరియు సంరక్షణ పనుల ద్వారా 1.74 %టీఎంసీ% ల నీటిని భూగర్భ



జలాలుగా పెంపొందించడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి 8051.94 ఎకరాలలో (3220.77 హె.) విస్తీర్ణములో ఉద్యాన పంటలలో వివిధ రకాలైన మామిడి, దానిమ్మ, బత్తాయి, జామ, నేరేడు మొదలగు పండ్ల తోటల పెంపకము చేపట్టడం జరిగిం దన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం లో 120.00 లక్షల పనిదినాలు కల్పించి 375.00 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించడానికి లక్ష్యముగా నిర్దేశించుకున్నామన్నారు. 2025-26 మొదటి త్రైమాసికములో భాగంగా ఏప్రిల్ నెలకు 24.62 లక్షల పనిదినాలు, మే నెలకు 32.59 లక్షలు, జూన్ నెలకు 10.79 లక్షల పనిదినాలు కలిపి మొత్తం 68.00 లక్షల పనిదినాలు పూర్తి చేసేందుకు లక్ష్యముగా నిర్దేశించామన్నారు. అలాగే 8,000 ఎకరాలలో పండ్లతోటల పెంపకము చేపట్టనున్నామన్నారు. ఉపాధి హామీ కింద పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన నీడ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, మజ్జిగ అందించడం, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించి ఉపాధి హామీ, ఎమ్ఐడిహెచ్ (ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్) పథకాలు ఉన్నాయని, దాని కింద 1,500 హెక్టార్లలో ఉద్యాన పంటలను క్రాప్ సబ్సిడీ, ప్లాంట్ మెటీరియల్ ఇస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యాలు మరియు కార్యాచరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 646 పశువుల నీటితొట్టెల నిర్మాణాలు, 31 చెరువుల పునరుద్ధరణ పనులు, 9 వేల ఫారం పాండ్స్ నిర్మాణాలు, 93 కిలోమీటర్ల మేర సప్లై మరియు ఫీడర్ చానల్ యందు పూడిక తీత పనులు, సగటు వేతనంలను "పంచ ప్రాధాన్యతలు" గా నిర్దేశించుకొని రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సగటు వేతనం రూ.307/- పొందే విధంగా గ్రూప్ మార్కింగ్ ఇచ్చి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నీటి నిల్వ మరియు భూసార సంరక్షణ పనులను చేపట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు, రైతులకు సుస్థిర ఆదాయ వనరులను కల్పించుటలో భాగంగా పండ్లతోటల పెంపకం, మౌలిక వసతులలో భాగంగా సిసి రోడ్లు, బిటి రోడ్లు, సిసి డ్రైన్స్, పశువుల తొట్టెలు మొదలకు పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉపాధి హామీ పనులను జాబ్ కార్డుదారులు విరివిగా ఉపయోగించుకోవాలని, తద్వారా ఆదాయం పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలశక్తి అభియాన్ ను దేశంలో 151 జిల్లాలలో అమలు చేయడం జరుగుతోందని, అనంతపురం జిల్లాలో కూడా ఈ పథకం కింద నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలు పెంపొందించే చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 109 కోట్లతో 6,948 పనులను పూర్తి చేసి దేశంలో 11వ స్థానంలో నిలిచామన్నారు. స్వర్ణ ఆంధ్ర కింద వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణంలో 5వ స్థానంలో, కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణంలో 2వ స్థానంలో ఉన్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పుష్కరిణి కార్యక్రమం తీసుకొచ్చారని, ఇందులో భాగంగా ఒక మండలానికి ఒక చెరువుని శుభ్రం చేసి ప్లాంటేషన్ చేపట్టి ఆహ్లాదకరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2024-25 రబీకి గాను జిల్లాలో ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, జిల్లాలో తీవ్ర ప్రభావిత ప్రాంతాలైన బెలుగుప్ప, గుంతకల్లు, పెద్దవడుగూరు, తాడిపత్రి, యల్లనూరు, యాడికి మండలాలు, మధ్యస్తంగా ప్రభావితమైన విడపనకల్లు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో భూగర్భ జలం సరాసరిగా 13 మీటర్లలో ఉందని, దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించిన విధంగా 8 మీటర్ల కన్నా తక్కువ తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈరోజు, రేపు అనంతపురం జిల్లాలో బలమైన గాలులు, ఉరుములు, మెరుపులు, వర్షం వచ్చే అవకాశం ఉందని వచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ ప్రెస్ మీట్ లో డ్వామా పిడి సలీమ్ భాష, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు, మరియు ఒక్కొక్కరికి 11 వేల రూపాయలు జరిమానా..



**అన్నమయ్య జిల్లా, మదనపల్లె, ఏప్రిల్ : 3, ( పల్లె సాక్షి : జిల్లా ప్రతినిధి )** అన్నమయ్య జిల్లా మదనపల్లి గౌరవ 2 వ కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ.బి. అబ్రహం గారు తీర్పు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి పర్యవేక్షణలో అన్నమయ్య జిల్లా పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు.

**"కేసు వివరాలు"** మదనపల్లి పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 104/2017 U/S 302.201.r/w34 IPC. కేసు వివరాలకు సంబంధించి, 22-8-2017 వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో ఆర్టీసీ డిపో వెనుక వైపు ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర ఒక వ్యక్తి హత్య చేయబడి ఉన్నాడని అప్పటి స్థానిక విఆర్ఓ శ్రీ నారాయణ నాయక్ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అప్పటి దర్యాప్తు అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీ. నిరంజన్ కుమార్, శ్రీ.పి.సురేష్ కుమార్, ఎస్ఐ శ్రీ. గంగిరెడ్డి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు అశోక్ వయస్సు 32 సంవత్సరాలు తండ్రి పేరు కృష్ణమూర్తి కెఆర్. పురం బెంగళూరు ఇతను ఆటో డ్రైవర్, ఆంజనేయస్వామి గుడి వద్ద మృతి చెంది ఉన్నాడని వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తులో ఈ హత్య కేసు కు సంబంధించి మొదటి ముద్దాయి అయిన శవాల భాస్కర్ తన భార్యతో మృతుడు అశోక్ అక్రమ సంబంధం కలిగి ఉన్నాడన్న అనుమానంతో 22/ 8/ 2017 వ రాత్రి సుమారు 11 గంటల సమయంలో మదనపల్లి పట్టణం బంబు బజార్ ప్రాంతానికి సంబంధించిన వివరాల ప్రకారం.. A1 శవాల భాస్కర్ వయస్సు 53 సంవత్సరాలు ఇతని తండ్రి పేరు లేట్ అక్కులప్ప. A 2.ఎస్ వెంకటేశు వయస్సు 30 సంవత్సరాలు తండ్రి పేరు లేట్ గుర్రప్ప బంబు బజార్ మదనపల్లి. A3. కె కళ్యాణ్, తండ్రి పేరు ఏసు, రామారావు కాలనీ మదనపల్లి. పై ముగ్గురు వ్యక్తులు అశోక్ ను కొట్టి చంపారని తగిన సాక్షాదారాలతో కోర్టు నందు చార్జ్ షీట్ వేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు యొక్క పూర్వాపరాలను పరిశీలించిన మదనపల్లి 2 వ కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ . బి.అబ్రహం గారు ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు తో పాటు ఒక్కొక్కరికి 11 వేల రూపాయల జరిమానా విధించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గారు ఐపీఎస్ గారు, నేరస్తులకు చట్టపరిధిలో తప్పకుండా శిక్షలు పడేలా చూడాలని అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని భావించి, మదనపల్లి డీఎస్పీ డి.కొండయ్య నాయుడు గారికి మరియు "టూ టౌన్" సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామచంద్ర గారికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ముద్దాయిలకు శిక్షలు పడడంలో కృషిచేసిన మదనపల్లి డిఎస్పీ డి.కొండయ్య నాయుడు, రెండవ పట్టణ సీఐ కె.రామచంద్ర, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.జయ నారాయణరెడ్డి, కోర్టు లైజెన్ ఆఫీసర్ జి.సతీష్ కుమార్, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ పి.వి.బాలసుబ్రహ్మణ్యం, కోర్ట్ కానిస్టేబుల్ మధుకుమార్ లను అన్నమయ్య జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ శ్రీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు పేర్కొన్నారు,

## ఆటోనగర్ ప్రాంతాన్ని పరిశీలించిన
## ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**ఎమ్మెల్యే తో పాటు పాల్గొన్న ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస్ మూర్తి,**
**కోర్టు కేసులో వాయిదా పడిన అభివృద్ధి పనులకు త్వరలో పరిష్కారం,**
**ఎమ్మెల్యే తో పాటు పాల్గొన్న భూమి యజమాని రమణ ఆటోనగర్ కార్మికులు**






**అన్నమయ్య జిల్లా, మదనపల్లె, ఏప్రిల్ : 3, (పల్లె సాక్షి : జిల్లా ప్రతినిధి)** మదనపల్లి గ్రా మీణ మండలం వలసపల్లి పంచాయతీలో గత 15 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఆటోనగర్ ప్రాంతాన్ని బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ భాష ఏ.పి ఐ.ఐ.సి జోనల్ మేనేజర్ శ్రీనివాసమూర్తి, హరి ప్రసాద్ రెడ్డి ల తో కలిసి పరిశీలించారు.. గత 15 సంవత్సరాలుగా ఆటోనగ ర్కు భూములు ఇచ్చిన రైతులు కోర్టు కేసులు కారణంగా పూర్తిస్థాయిలో ఆటోనగర్ ని అభివృద్ధి చేయలేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే అన్నారు.. వీలైనంత త్వరలో ఆటోనగర్ పోర్టు విషయాలను పరిష్కరించి సంబంధిత రైతులతో ఒప్పించి ఆటోనగర్ ప్రాంతానికి ఉన్న ఇబ్బందులను తొలగించి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.... ఈ కార్యక్రమంలో భూ యజమాని రైతు రమణయ్య నాయుడు, సీతక్క యుగంధర్, పారిశ్రామిక వేత్త భూశెట్టి విజయ్ , గురు , మంచూరు, సురేందర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి నుంచి పళని కి నూతన బస్సు సర్వీసును
## ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి..

**భక్తుల కోరిక మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి నుంచి పళని కి నూతన బస్సు సర్వీస్ లను ప్రారంభించారు..**

**తిరుపతి ఏప్రిల్ 3 (పల్లె సాక్షి ప్రతినిధ):** తిరుపతి పళని ఆధ్యాత్మిక క్షేత్రాల మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



గురువారం మంగళ గిరిలో ప్రారంభించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరి ప్రసాద్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా పసుపులేటి హరిప్రసాద్ మరియు తిరుపతి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య నివారణకు చర్యలు చేపట్టండి

**ఏప్రిల్ 15 తర్వాత ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయి...అధికారులు అప్రమత్తంగా ఉండండి..జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్**

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి,ఏప్రిల్ 03 :**







వేసవి ని దృష్టిలో ఉంచుకొని కుప్పం నియోజకవర్గం లో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపీడీఓ లను,ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కడ ప్రాజెక్ట్ కార్యాలయంలో కుప్పం నియోజకవర్గానికి సంబంధించి కుప్పం మునిసిపాలిటీ మరియు నాలుగు మండలాల పరిధిలో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు, సంబంధిత అంశాలపై ఎంపీడీఓలు,ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తో కలిసి సమీక్షించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని,ఇది వరకే సూచించడం జరిగిందని దీన్ని పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా లో భూగర్భ జలాల నీటిమట్టం తగ్గుతున్నదని దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో పంచాయతీ సెక్రటరీలు,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయడంలో పూర్తి బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలన్నారు.గ్రామ పంచాయతీ నిధులను తాగునీటి సమస్య పరిష్కారానికి వినియోగించడం లో అందుకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. సమస్య ఉన్నచోట బోర్లకు డిపనింగ్ చేయడం, అవసరమైన చోట కొత్త బోర్లు వేయడం జరుగుతున్నదని, బోర్లు వేసినప్పటికీ విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో తాగునీరు సరఫరా చేయలేక పోతున్నామని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా.. కలెక్టర్ వెంటనే స్పందించి రెస్కో అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య ను పరిష్కరించాలని ఆదేశించారు. కుప్పం మునిసిపాలిటీ, మండలాల వారీగా తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమీక్షించారు. హంద్రీ నీవా, దేవాలయాల నిర్మాణం తో సహ నరేగ ద్వారా చేపట్టే పనుల గురించి సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

## నవోదయలో కష్టపడి చదివి పరీక్షలలో ఉత్తీర్ణత సంపాదించుకున్న
## ప్రకాశం జిల్లా ఆణిముత్యం తుమ్మలపూడి లక్ష్మీ లాస్య

**తల్లితండ్రుల కష్టాన్ని మరియు ఉపాధ్యాయుల నమ్మకాన్ని కష్టపడి చదివి నిలబెట్టిన తుమ్మలపూడి లక్ష్మి లాస్య**

**ప్రకాశం జిల్లా పల్లె సాక్షి న్యూస్ 04 ఏప్రిల్ 2025 :** టంగుటూరు మండలం కొణిజేడు గ్రామానికి చెందిన తుమ్మలపూడి మహేష్ విజయలక్ష్మి కుమార్తె కొత్తపట్నం కస్తూర్బా



గాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. ఈ పాప చదువు లో ఎప్పుడూ ముందువరసలో ఉంటూ ఉపాధ్యాయు ల మన్ననలు పొందుతున్న లాస్య నవోదయ 9 తరగతిలో మంచి ర్యాంకు సాధించి కొత్తపట్నం కస్తూర్బా గాంధీ పాఠశాల కు మంచి పేరు తెచ్చినది నవోదయలో ర్యాంక్ సాధించినందుకు పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎస్. అరుణ పాపకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తో పాటు పాఠశాల సిబ్బంది మరియు తోటి విద్యార్థులు లక్ష్మీ లాస్యకు అభినందనలు తెలియజేయడం జరిగింది . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పాప వల్లే ప్రతి ఒక్క విద్యార్థిని చదువులో ముందుంటూ పాఠశాలకు మంచి పేరు తద్వారా కన్న తల్లిదండ్రులకు సంతోషం కలిగించే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి పై చదువులకు వెళ్లాలని వారు కోరారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన
## ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల జిల్లా పల్లె సాక్షి న్యూస్ ప్రతినిధి 04 ఏప్రిల్ 2025** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం నందు లక్ష రూపాయల (పక్కిరి కొత్తూరు 25,000 , చెన్నారెడ్డి 53,333 , కిషోర్ 23,400) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఫిరోజ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది







## ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని
## ప్రారంభించిన ఎంపీడీవో పురుషోత్తం







**వెదురుకుప్పం పల్లె సాక్షి ప్రతినిధి ఏప్రిల్ 3 :** మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా ఐ వీ ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ ద్వారా ప్రజా అభిప్రాయాన్ని సేకరించుటకు వెదురు కుప్పం మండలంలోని 5 పంచాయ తీలు (పచ్చికాపల్లం, కొమరగుంట, వెదురు కుప్పం, పాతగుంట & నల్ల వెంగనపల్లి) ఎంపిక కాబడినందున గ్రామపంచాయతీల లోని అన్ని ఆవాసాల్లో విధిగా చెత్త సేకరణ జరగాలని మరియు వివిధ రకాల ప్రసార మాధ్యమాల ద్వారా ముఖ్యంగా మైక్ అనౌన్స్మెంట్, కరపత్రాలు, బ్యానర్స్ & స్వయం సహాయక సంఘాల ద్వారా ఐవీఆర్ఎస్ కార్యక్రమాన్ని అందరికీ తెలియజేసి 100% ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా & ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ కార్యక్రమం పై అవగాహన కల్పించడం కొరకు వెదురుకుప్పం ఎంపీడీవో పురుషోత్తం గారు 5 గ్రామపంచాయతీలో పర్యటించి పంచాయతీ కార్యదర్శులకు & గ్రీన్ అంబాసిడర్స్ కి పలు సూచనలు చేయడం జరిగింది.

## గిద్దలూరులో క్రైస్తవుల నిరసన ర్యాలీ

**గిద్దలూరు పల్లె సాక్షి న్యూస్ ప్రతినిధి 04 ఏప్రిల్ 2025** ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో పాస్టర్ ప్రవీణ్ మరణం పై ఉన్నత స్థాయి విచారణ జరపాలని పాస్టర్లు, క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా గాంధీ బొమ్మ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ కేసులో సరైన దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని పాస్టర్ ను చంపిన వారికి వెంటనే శిక్షించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రెవెన్యూ సమస్యలు పరిష్కారంలో అలసత్వం వీడండి

**సమస్యల పరిష్కారానికి శ్రద్ధ పెట్టండి.. జిల్లా కలెక్టర్ సుమీత్ కుమార్**

**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి,ఏప్రిల్ 03:** రెవెన్యూ సమస్యల పరిష్కారం నకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు.. గురువారం కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో కుప్పం నియోజకవర్గం నకు సంబంధించి కుప్పం, గుడిపల్లి రామకుప్పం, శాంతిపురం మండలాల తహసీల్దార్ లు డీటీలు ఆర్ ఐ లు, వీఆర్ఓ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెవెన్యూ అధికారులు, సిబ్బంది వారి పరిధిలో గల గ్రామాల వారీగా అందిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు... రెవిన్యూ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు రావడం జరుగుతుందని, అలా వచ్చిన వారితో మర్యాద పూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విషయంలో చొరవ చూపాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి సమస్యలనుపరిష్కరించాలని, పరిష్కా రం చేయడంలో కాలయాపన తగదని,ఇలాంటి వారిపై చర్యలు తప్పవని






హెచ్చరించారు..అందిన అర్జీలను నిర్దేశించిన సమయానికి పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించడం లో అలసత్వం వహించి బాధ్యత రాహిత్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారంలో పారదర్శ కంగా అధికారులు పనిచేయాలని తెలిపారు.. వెబ్లాండ్ ప్యూరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ప్రభుత్వ స్థలాలను గుర్తించడం జరిగిందని వాటిని పరిరక్షించాలన్నా రు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే సరుకులను సకాలంలో కార్డుదారులకు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా మండలాల వారీగా మ్యూటే షన్ లు,ఎఫ్ లైన్ పిటిషన్, ఆర్ ఓ ఆర్ సంబంధిత అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఎస్ ఓ శంకర న్,కుప్పం, గుడిపల్లి, రామకుప్పం, శాంతిపురం తహసిల్దార్ లు చిట్టిబాబు, సీతారాం,కౌలేష్, శివయ్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో
# డాక్టర్ గజ్జల

**సత్తెనపల్లి ఏప్రిల్ 3,పల్లె సాక్షి,** సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామనికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిడిపూడి బాపిరెడ్డి విజయమ్మ నూతన గృహప్రవేశ



కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాపిరెడ్డి కుటుంబ సభ్యులకు సుధీర్ భార్గవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు రాష్ట్ర రైతు సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి
# అభినందన సభ


**విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గురిజాల రామమోహన్ రెడ్డి**

స్థానిక పట్టణం లోని మండి బజార్ నందు గల శ్రీ షాపింగ్ కాంప్లెక్స్ నందు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ కి ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. వికలాంగుల పోరాట హక్కుల సమితి జాతీయ కమిటీ సభ్యులు గురజాల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభను ఉద్దేశించి సత్య కుమార్ మాట్లాడుతూ, దాదాపు మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా మాదిగలకు రిజర్వేషన్ దొరికిందని, ప్రధానంగా మందకృష్ణ మాదిగ కృషి వెలకట్టలేనిదని, వికలాంగుల హక్కులను పోరాడి తీసుకురావడంలో మరియు బుడగ బేడ జంగాలకు ఎస్సీ ఉప కులాలలో చేర్చడంలో కూడా మందకృష్ణ కృషి ఎంతో ఉందని, ప్రొద్దుటూరు వాసిగా సభ ఏర్పాటు చేయడం చాలా ఆనందం కలిగించిందని, మరి ముఖ్యంగా మాదిగ సోదరులను కలవడం వారి మధ్య సభ జరుపుకోవడం ఆనందంగా ఉందనిసభలో అనంతరం వి హెచ్ పి ఎస్ జాతీయ కోరిక వైస్ ప్రెసిడెంట్ గురిజాల రామమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు బేడ, బుడగ సంఘం వారు శాలవతో సత్కరించి వారికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ సభ్యులు గురజాల రామమోహన్ రెడ్డి,సంస్కృతి స్వచ్ఛంద సేవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి,మరియు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు శివ మరియు ఎంఎస్ఎఫ్ నాయకులు,విద్యార్థి సంఘ నాయకులు కత్తి ఓబులేసు, జగన్,బయన్న,మరియు దళిత సమైక్య ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అంతేకాకుండా రంగన్న గారి గడ్డ గ్రామమునందు పశువులకు త్రాగడానికి నీటి తొట్టెలకు పూజా కార్యక్రమాలు



నిర్వహించారు. అంతేకాకుండాతొ గటపల్లె గ్రామంలో నూతనంగా వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తనాన్ని. అంతేకాకుండా బొల్లినేని వారి పల్లికి లంకె పల్లె వారి పల్లె కి ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో 20 లక్షల అరవై ఏడు వేల రూపా యలతో సిసి రోడ్లు నూతనంగా ప్రారంభించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ నాయకుడు మోహన్ రెడ్డి బ్రదర్ చిన్నగొట్టిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డప్ప పదవి విరమణ పొందడంతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తనని ముఖ్య అతిథిగా పాల్గొని సంద్ర రెడ్డప్ప కుటుంబ సభ్యులకు ఘనంగా దుశాల్వతుసత్కరించారు.. అంతేకాకుండా గజరాజుల దాడిలో రైతు పంట పొలాల నష్ట పరిహారం కింద రైతులకు 10 లక్షల 24 రూపాయలు చెక్కులు రైతులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జనార్ధన్ రాజు ఎంపీడీవో గిడ్డయ్య యుపిఆర్డి సోమశేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మదనమోహన్ మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ ఆర్ వి రమణారెడ్డి మోహన్ రెడ్డి నీటి తీరువ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు చోటా మస్తాన్ వెంకటరత్నం కుమారస్వామి రెడ్డి నాగచంగమ నాయుడు కృష్ణమూర్తి అనంత చంద్రశేఖర్ మురళి జనసేన మండల ఇన్చార్జి రూపేష్ఏవో ధనలక్ష్మి ఆర్టికల్స్ అధికారి శివకుమారి ఐసిడిసి సూపర్వైజర్ సుహాసిని ఏపిఎం స్వర్ణలత ప్రభుత్వ అధికారులు మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి :** మండలంలోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సాయివరపు కృష్ణన్న 1వ వర్ధంతి సందర్భంగా భార్య లక్ష్మీదేవి, కుమారుడు సాయివరపు నాగరాజు, కోడలు నాగలక్ష్మి, మనవడు శశిధర్ వీరి కుటుంబము భోజనాలు సిద్ధపరచి అగాపే ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వక్ఫ్ బోర్డు ఆస్తులను...
# ముఖ్యమంత్రి చంద్రబాబు కాపాడుతారు

### ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు అభయమిచ్చాడు

### జగన్మోహన్ రెడ్డి దొడ్డి దారి రాజకీయాలు ఎవ్వరూ నమ్మొద్దు...మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**అన్నమయ్య జిల్లా, మదనపల్లె , ఏప్రిల్ : 3, ( పల్లె సాక్షి : జిల్లా ప్రతినిధి )** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లు పై ముస్లిం సోదరులు అనుమానించాల్సిన పనిలేదు, రాష్ట్రంలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడే బాధ్యత పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్నారని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలియజేశారు, గత నెల అమరావతి లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నేను ప్రతిపాదించి చర్చించిన వక్ఫ్ బోర్డు ఆస్తులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు, అదే విషయపై శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు, కమిటీ వేశారు, వక్ఫ్ బోర్డు ఆస్తులపై సమగ్ర వివరాలు అందజేయాలని కోరారు, మేము అందజేసిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రధాన మంత్రి మోడీకి అందజేసి అవే అంశాలను వక్ఫ్ బోర్డు బిల్లు లో ఆమోదింపజేశారు, అందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు



తెలిపారు. గతంలో హైదరాబాద్ లో పాత బస్తీ లో మూడు నెలలు కర్ఫ్యూ వాతావరణం ఉండేది , దానిని ప్రక్షాళన చేసి ముస్లిం సోదరులకు బధ్రత కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది, తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ ముస్లిం మైనార్టీలకు అండగా నిలిచిన పార్టీ, రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారు, ఈ సందర్భంగా పార్లమెంటు లో ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు ప్రతులను ఎమ్మెల్యే ప్రదర్శించారు , ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి దొడ్డి దారి రాజకీయాలు చేస్తున్నారు, ముస్లిం లు ఐక్యత ను దెబ్బతీయాలని చూస్తున్నారు, అలాంటివి నమ్మొద్దని హితవు పలికారు, మదనపల్లె లో వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడిన ఏకైక వ్యక్తి నేనేనంటూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా హర్షధ్వానాలు మధ్య తెలియజేశారు. మదనపల్లె వక్ఫ్ బోర్డు ఆస్తుల గురించి మాట్లాడే అర్హత ప్రతిపక్షాలను లేదన్నారు, ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు మాట్లాడారు , విలేకరుల సమావేశంలో టీడీపీ అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్, బాలు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల వక్ఫ్ బిల్లును
# వెనక్కి తీసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి**

**గిద్దలూరు పల్లె సాక్షి న్యూస్ ప్రతినిధి 04 ఏప్రిల్ 2025 :** వక్ఫ్ సవరణ చట్టంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఖరి స్పష్టం చేసిందని మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి అన్నారు. వక్ఫ్ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పార్లమెంట్ సాక్షిగా వైఎస్ఆర్ సిపి ప్రకటించిందన్నారు. లోకసభలో ఎంపీ మిథున్ రెడ్డి, ఇతర ఎంపీలు స్వయంగా ప్రకటించారన్నారు. ఆ రోజు జెపిసికి సిపారసు చేశారని, జెపిసికి వచ్చినప్పుడు ప్రతి ప్రాంతంలో కూడా పార్లమెంట్ సభ్యులను కలసి ప్రతి ఒక్కరూ కూడా



ఆవేదనను వ్యక్తపరిచారన్నారు. ఈ రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ అయిన వైఎస్ఆర్ సిపి నిజాయితీ, విలువలతో అందరి మనోభావాలను గౌరవిస్తూ నడుస్తోందన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకమని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి స్టాండ్ తీసుకుందన్నారు. మిగతా టిడిపి, జనసేనలు విప్ జారీ చేశాయని, కొన్ని పార్టీలు మభ్యపెట్టడానికి కొన్ని మార్పులు అడుగుతున్నామని చెప్పుచున్నారన్నారు. వైఎస్ఆర్ సిపి మొదట్లోనే ఇంట్రడక్షన్ బిల్లునే వ్యతిరేకించిందన్నారు. ఈ బిల్లే ప్రవేశ పెట్టకూడదు అని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు నాగార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## నాటు సారా బట్టిని, 100 లీటర్ల బెల్లపు ఊటను, సామాగ్రిని ధ్వంసం చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు



**గిద్దలూరు పల్లె సాక్షి న్యూస్ ప్రతినిధి 04 ఏప్రిల్ 2025** నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ప్రకాశం జిల్లా వారి ఆదేశాల మేరకు గిద్దలూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి ఎక్సైజ్ నేరముల కొరకు గాలింపు నిర్వహించు చుండగా గిద్దలూరు మండలంలోని బురుజు పల్లి అటవీ ప్రాంతంలో ఒక నాటు సారా బట్టిని గుర్తించి 100 లీటర్ల బెల్లపు ఊటను, బట్టి సామాగ్రిని ధ్వంసం చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ దాడుల్లో గిద్దలూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. జయరావు, హెడ్ కానిస్టేబుల్ యూసఫ్ షరీఫ్, కానిస్టేబుల్ శ్రీపతి, రహంతుల్లా మరియు అసదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఫెస్టివల్‌ను...
# విజయవంతం చేద్దాం

**: వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ**

**వీసీ ప్రసన్నశ్రీ కి కళల పట్ల ఆసక్తి ప్రశంసనీయం**

**ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి**

**రాజానగరం :–** నేడు 4వ తేదీన సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో జరుగుతున్న "అమరావతి చిత్రకళా వీధి – ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్"కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని, సమష్టిగా ప్రోగ్రాం ను విజయవంతం






చేద్దామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. గురువారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో అమరావతి చిత్రకళా వీధి ప్రోగ్రామ్ కు సంబంధించి ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు శిక్షణ మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ, ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.ఆర్.వో ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అమరావతి చిత్రకళా వీధి – ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్ కు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విభాగం నుండి 120 మంది వాలంటీర్లు సహకారాన్ని అందిస్తారని తెలిపారు. మన కళలు, సంస్కృతిని తెలియజేసే కార్యక్రమాలలో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. నిండు గర్భిణి అయినప్పటికి కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశ్వవిద్యాలయం నుండి 38 మంది కళాకారులు, వివిధ ఆర్ట్స్ ను ప్రదర్శించేందుకు 12 మంది కళాకారులు, హస్తకళలను ప్రదర్శించేందుకు ఏడుగురు విశ్వవిద్యాలయం నుండి హాజరవుతున్నారని చెప్పారు. కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి మాట్లాడుతూ "అమరావతి చిత్రకళా వీధి – ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్" ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నకార్యక్రమం అని దీనికి సహకరిస్తున్న అందరికి ధన్యవాదాలు తెలుపారు. కళలను సంస్కృతిని ఎంతగానో ఆదరిస్తున్న ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ నన్నయ విశ్వవిద్యాలయం వీసీ గా ఉండటం హర్షనీయమని ప్రశంసించారు. "అమరావతి చిత్రకళా వీధి – ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్" ప్రోగ్రామ్ ను చెప్పినప్పుడు ఎంతో ఆనందంగా అవసరమైన సూచనలు సలహాలు అందించారని అన్నారు. లైవ్ ఆర్ట్ క్రియేషన్స్, ఆర్ట్ ఎగ్జిబిషన్ అండ్ ఇన్స్టాలేషన్, హస్తకళా ప్రదర్శనలు, ఆర్టిస్ట్ టాక్ సెషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆర్టిస్ట్ అవార్డు అండ్ రికగ్నిషన్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.ఆర్.వో. ఆనంద్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.పి.వెంకటేశ్వర రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎం.గోపాలకృష్ణ, ఎ.ఎం.శిరీషా, ఎల్.సుజాత, ఎస్.రాజ్యలక్ష్మి, ఎల్.ముత్యాలనాయుడు, అప్పలరాజు, కె.రాజరాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో టిడిపి కార్యకర్త ఆత్మహత్యాయత్నం

### ఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి లోకేష్ బాబు

**అన్నమయ్య జిల్లా, మదనపల్లె, ఏప్రిల్ :3 , (పల్లె సాక్షి: జిల్లా ప్రతినిధి )** మదనపల్లిలో గురువారం ఇంట్లో ఎవరూ లేనీ సమయంలో చేనేత కార్మికుడు , ఐటీడీపీ కార్యకర్త , వేల్పుల వెంకటేష్ ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డారు, తెలుగుదేశం కార్యకర్త వేల్పుల వెంకటేష్ ఐటీడీపీ లో గత 5 సంవత్సరాలు గా చురుకుగా పాల్గొన్నారు , ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యాయత్నం కు పాల్పడినట్లు తెలిసింది ,అనంతరం పరిస్థితి సీరియస్ గా ఉండడంతో కుటుంబీకులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యాన్ని అందించారు. విషయం తెలుసుకున్న మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష వెంకటేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పాడు. అనంతరం వేల్పుల వెంకటేష్ కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయాన్ని అందించి వేల్పుల వెంకటేష్ ఆస్పత్రి అయ్యే ఖర్చు అంతా తానే





భరిస్తమని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించాడు. ఐదేళ్ల పార్టీ కోసం కష్టపడి ఆర్థికంగా అప్పుల పాలయ్యానని సోషల్ మీడియా వేదికగా మంత్రి నారా లోకేష్ కు ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేయడంతో నారా లోకేష్ వెంటనే స్పందించాడు. వేల్పుల వెంకటేష్ ఘటన అనంతరం నారా లోకేష్ తన ఎక్స్ వేదికగా హార్ట్ బై ద సూసైడ్ అటెంప్ట్ ఆఫ్ వేల్పుల వెంకటేష్ ఐ టి డి పి. వి విల్ కవర్ ఆల్ మెడికల్ ఎక్స్పెన్సివ్ ఇన్సూరెన్స్ రికవరీ. ద వెల్ఫేర్ ఆఫ్ ఈజ్ ఫ్యామిలీ విల్ బి మై పర్సనల్ రెస్పాన్సిబిలిటీ. ఐ రిక్వెస్ట్ ఆల్ ద కార్యకర్తస్ విత్ ఫ్లోడెడ్ హాండ్స్ అంటూ పోస్ట్ చేశాడు.... మదనపల్లి లో పర్యటించిన జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు తో కలిసి మీనాక్షి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వేల్పుల వెంకటేశు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే షాజహాన్ భాష మరొకమారు పరామర్శించారు... ఎమ్మెల్యే తో పాటు ఎర్రబెల్లి వెంకటరమణారెడ్డి, పురుషోత్తం, రఘుపతి నాయుడు, బిల్డర్ రామకృష్ణ, జయచంద్ర, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

## సిసి రహదారి నిర్మాణానికి
# నిధులు మంజూరు
### తీరనున్న దీర్ఘకాలిక సమస్య...

**హొళగుంద, ఏప్రిల్ 3, పల్లె సాక్షి :** హొళగుంద మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్, బస్టాండు నుండి కోగిలతోట రహదారి వరకు సిసి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ,ఎల్ ఎల్ సి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేకరులతో మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా దీర్ఘకాలంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించనున్నట్లు వారు అన్నారు. వాల్మీకి సర్కిల్ నుండి కోగిలతోట రోడ్డు వరకు సిసి రహదారి, మురుగు కాలువ నిర్మాణం చేపట్టుటకు ప్రత్యేక నిధుల ద్వారా సుమారు 2 కోట్ల నిధులు మంజూరుకు గురువారం ఉత్తర్వులు వెలవడినట్లు వారు తెలిపారు.సిసి



రహదారి నిర్మాణం చేపడితే ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకనుందని వారు తెలియజేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి ఆదోని హొళగుంద డబుల్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి రహదారి నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రద్దు కావడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉన్నత అధికారులతో రోడ్డు విషయంపై చర్చించడం జరిగిందన్నారు. ఆదోని హొళ గుంద ప్రధాన రహదారి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసేందుకు ఉన్నతాధికారులతో ప్రతినిత్యం చర్చించడం జరుగుతుందని ఆ రహదారి నిర్మాణ పనులకు కూడా ప్రభుత్వము నాబార్డ్ నిధుల ద్వారా నిధులు మంజూరు చేసేందుకు అవకాశాలు నిండుగా ఉన్నాయని వారు అన్నారు.

### చిలకలడోన్‌లో ఇనాం భూములను...
## కబ్జాకు ప్రయత్నం

తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన ఏపీ ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు నేపాల్.



**మంత్రాలయం ఏప్రిల్ 3 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** మండల పరిధిలోని చిలకలడోన్ గ్రామంలో ఒక వ్యక్తి సర్వే నంబర్ 62 లక్ష్మమ్మ అవ్వ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి గల భూములను కబ్జాకు పాల్పడుతున్నారన ఏపీ ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ తహసిల్దార్ రవి కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల అధికారులు అక్రమ దారుల దగ్గర ముడుపులు తీసుకోని నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలను మరియు నకిలీ ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్లును పెట్టి అక్రమంగా ఇనాం భూములను కబ్జా కోరుల చేతుల్లో పెడుతున్నారాని తెలిపారు. అధికారులకు ముడుపులు ఇచ్చి అక్రమంగా పనులు చేసుకొని వారి అబ్బా సంపాదించినా సొమ్ము లా ఎగరేసుకు పోతున్నారని, ఇలాంటి వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇలాంటి వారిపై ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్ పిఎస్ నాయకులు ఈమానిల్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మఠంలో భక్తుల...
## కోలాహలం

**మంత్రాలయం ఏప్రిల్ 3 టుడే పల్లె సాక్షి వి(వెంకట్ రాజు)** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు



వచ్చిన భక్తులతో శ్రీ మఠంలో కోలాహలం నెలకొంది. గురువారం స్వామి వారి దర్శనార్థమై దేశ నలుమూలల నుంచి వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొనేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల, నడుమ శ్రీ మఠం ప్రాకారంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

### రేషన్ షాపును సీజ్ చేసిన
## ఎన్ఫోర్స్మెంట్ అధికారులు



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 03 పల్లె సాక్షి** వైయస్సార్ కడప జిల్లా కాశినాయన మండలం నరసాపురంలో రేషన్ షాప్ సీజ్ చేసినట్లు తెలిపిన ఎన్ఫోర్స్మెంట్ డిటి శివశంకర్.గురువారం రేషన్ షాపును ఎన్ఫోర్స్మెంట్ డిటి శివశంకర్ ఆద్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో రేషన్ షాపులో 50 బస్తాల బియ్యం ,75 కిలోల చక్కెర తక్కువగా ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసిన ఎన్ఫోర్స్మెంట్ డిటి.

### ఏపీఓగా బాధ్యతలు చేపట్టిన...
## వెంకటేశ్వర్లు నాయక్

**బెల్లంకొండ ఏప్రిల్ 3,పల్లె సాక్షి,** బెల్లంకొండ ఏపీఓగా ఝూటావత్ వెంకటేశ్వర్లు నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు.సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి



అభినందనలు తెలియజేశారు. వెంకటేశ్వర్లు నాయక్ ఇదివరకు మాచవరం మండలంలో పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ మండలం లోని సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి పని కల్పించేటట్టు చర్యలు చేపడతామన్నారు.కూలీలకు సకాలంలో డబ్బులు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఇంకుడు గుంతలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నరు. ఉపాధి హామీ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు అందిస్తానన్నారు సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఉపాధి హామీ పనులను బిల్లుల సమస్యలను పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమం సిబ్బంది పాల్గొన్నారు


### పార్లపల్లి ఎస్సీ భూములకు హద్దులు, రాస్తా
## చూపకపోవడం దారుణం

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 3 పల్లె సాక్షి :** బాధితులు ప్రజాసంఘాల నాయకులను ఆశ్రయించి ఎమ్మిగనూరు తహసిల్దార్ శేషా ఫనికి రిప్రెజెంటేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా



ప్రజా సంఘ నాయకులు రామతీర్థం అమరేష్, మాల నరసప్ప, సుమాల చార్లెస్, ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ సుమారుగా మూడు సంవత్సరాల నుండి పార్లపల్లి దళితుల భూములకు సంబంధిత అధికారులు రస్తా చూపకుండా అదేవిధంగా గువ్వలదొడ్డి గ్రామానికి చెందిన పెత్తందారుల కులాలైన కురువ, ఈడిగకులస్తులు వీరు భూమిని ఆక్రమించుకుంటే ఇంతవరకు హద్దులు చూపకపోవడం చాలా దారుణం అన్నారు, తక్షణమే ఎమ్మార్వో గారు చొరవ తీసుకొని దళితుల భూములకు రస్తా, హద్దులు చూపించాలని మాట్లాడారు లేనిపక్షంలో బాధితులకు అండగా నిలబడి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎమ్మార్వో శేషా ఫణి గారు స్పందిస్తూ తక్షణమే సంబంధిత సమస్య పట్ల ఎంక్వయిరీ చేయించి న్యాయం చేస్తామని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ నాయకులు మునెప్ప, మల్లేష్, దినకర్ పార్లపల్లి గ్రామం ఎస్సీ బాధితులు గిడ్డన్న, దేవదానం, జయరాజు, బాబు ,షడ్రక్ ,పెద్ద నాగేష్, నడిపి నాగేష్, నాగేష్ చిన్న నాగేష్ లు పాల్గొన్నారు.

### శివాలయంలో పూజలు నిర్వహించిన
## ఎమ్మెల్యే డా.దాసరి సుధా..



**బద్వేలు, ఏప్రిల్ 03 పల్లె సాక్షి ప్రతినిధి :** బద్వేలు మున్సిపాలిటీ శ్రీ కృష్ణ దేవరాయ నగర్ నందు గల శివాలయం వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వాన మేరకు స్వామిని దర్శించుకొని,పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను వేద పండితుల ఆశీర్వదించారు.అనంతరం ఆలయ కమిటీ వారు దుస్సాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమం లో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి, జడ్.పి.చైర్మన్ రామ గోవింద రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,బద్వేల్ యం.పి. పి రామ సుబ్బారెడ్డి,సీనియర్ నాయకులు పోలి రెడ్డి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## ఉరుసు మహోత్సవం

**వెల్దుర్తి ఏప్రిల్ 3 ( పల్లె సాక్షి ) :** వెల్దుర్తి గ్రామం వీరన్న గట్టుపై వెలసిన వన్నూరు షావలి సాములు జలాల్ వల్లి స్వాముల వారి దాసు డైన ముస్తకీమ్ అలీషా ఖలీ ఫా రఫాయి దర్గా ముజఫర్ ఉరుసు మహోత్సవం 9వ తేదీ బుధవారం శ్రీ స్వాములవారి గంధం 10వ తేదీ గురువారం ఉరుసు మహోత్సవం ( పేదలకు అన్నదానం ) 11వ తేదీ స్వాముల వారి కిస్తీ బండి ఊరిలోఊరేగింపు చేయబడును అదేరోజు స్వాముల వారి జాత్తాలు చేయబడును కావున గ్రామ పెద్దలు భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వాములవారి ఆశీర్వాదం పొంది శ్రీ స్వాముల వారి ప్రసాదం చూసుకొని కలియుగ పాపాలను పోగొట్టుకుందురని స్వాములవారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరు.



## ఉపాధి హామీ లో బదిలీలు

**మంత్రాలయం ఏప్రిల్ 3 టుడే పల్లె సాక్షి(వి.వెంకట్ రాజు)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎపిఓ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు బదిలీ అయ్యారు. గురువారం మండల ఏపిఓ గా భక్తవత్సలం,ఎంపిడిఓ రాధ అనుమతితో బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎంపిడిఓ రాధ మాట్లాడుతూ హొలగుంద మండల ఏపీఓ గా పని చేస్తున్న ఆయన బదిలీ పై మంత్రాలయం వచ్చారని ఇక్కడ పని చేస్తున్న ఏపిఓ తిమ్మారెడ్డి హొలగుంద మండల ఏపిఓ గా బదిలీ పై వెళ్ళారని తెలిపారు . టెక్నికల్ అసిస్టెంట్లు గా విధులు నిర్వహిస్తున్న రఘువీరనాయుడు ఎమ్మిగనూరు కు, గణేష్ రేణుకలు పెద్దకడుబూరు మండలానికి బదిలీ కాగా ఈసి శ్రీనివాసులు మరో టెక్నికల్ అసిస్టెంట్ మరధ్వతి నందవరం మండలానికి బదిలీ కాగా పెద్దకడుబూరు మండలం నుంచి రామ్మోహన్ రెడ్డి, సి బెళగల్ మండలం నుంచి హితేంద్ర రెడ్డి మంత్రాలయం మండలానికి బదిలీ పై వచ్చినట్లు తెలిపారు. 9 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు కొందరు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారని, మరో ఇద్దరు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.



## ముందుకు పారని మురుగు...
# వీధిలైట్లు వెలుగక అవస్థలు..
### పట్టించుకోని అధికారులు, పాలకులు....దిక్కు తోచని స్థితిలో ప్రజలు

**బెల్లంకొండ ఏప్రిల్ 3,పల్లె సాక్షి,** మండలంలోని నందిరాజుపాలెం గ్రామంలో మురుగు నీటిపారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయింది.సక్రమంగా కాలువలు లేక పలుచోట్ల చెరువుల మారుతుంది.దీంతో గ్రామంలో దోమల సమస్య తీవ్రంగా మారి కంటిమీద కునుకు కరువైంది. గ్రామంలో మురుగు బయటకు పోవటానికి కాలువలు సక్రమంగా లేవు.ఒకేచోట నిలిచిపోయి చెరువుల మారుతుంది. ఇది ఎండలకు ఎండలే తప్ప బయటకు పోయే మార్గం లేదు.గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా బాధపడుతున్నారు. గ్రామంలో నిలిచిన మురుగు కాలువల్లో కనీసం బ్లీచింగ్ కానీ ఫాగింగ్ పిచికారి చేయటం గాని ఇలాంటివి చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. పలు వీధులలో చిమ్మ చీకటే పలు కాలనీలో వీధి దీపాలు వెలుగక ప్రజలు



చిమ్మ చీకటిలోనే ఉండాల్సిన పరిస్థితి గ్రామంలో దాపరించింది. ఓవైపు మురుగు పారక వీధి దీపాలు వెలుగక ప్రజలు దినస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు పాలించే పాలకులు గ్రామంపై దృష్టి సారించకపోవడంతో గ్రామం రోజురోజుకు మరింత అధ్వానంగా తయారవుతుందని ఆందోళన చెందుతు న్నారు. సమస్యపై పంచాయితీ కార్యదర్శికి చరవాణి ద్వారా వివరణ కొరకు సంప్రదించగా చరవాణి కి అందుబాటులో లేకపోవడం కోసమెరుపు..ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీటి కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి చూపే విధంగా చర్యలు తీసుకోని మురుగునీరు ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

# స్వయం సహాయక సంఘాల శిక్షణ కార్యక్రమం

**జీవనోధి ప్రణాళికలను పకడ్బందీగా చేయాలి...ఏపీఎం శ్రీనివాసులు వి. బి.కె.లు కు వెల్లడించారు**

**పెద్దకడబూరు,ఏప్రిల్ 03 : (టుడేపల్లెసాక్షి):** పెద్దకడబూరు గ్రామంలో వెలుగు కార్యాలయంలో గురువారం ఏపీవో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏపీవో శ్రీనివాసులు మాట్లాడుతూ 2025 - 2026 సంవత్సరానికిగాను స్వయం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ శిక్షణ తరగతుల క్లస్టర్ల వారిగా నాలుగు రోజులపాటు జరుగుతాయని






శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల వార్షిక అప్పులు మరియు జీవనోపాధుల ప్రణాళికలు తయారీపై వీఓఏలు, ఎన్యూమరేటర్లకు మండల స్థాయి శిక్షణ తరగతులు సహాయక సంఘాలకు వార్షిక అప్పులు మరియు జీవనోపాధుల ప్రణాళికలను పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. ప్రణాళికల తయారీలో తెలిపారు. శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వీవోఏలు బుషిరెడ్డి,మారెప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ భార్య మృతి తో మళ్లీ మొదలైన
# శ్మశాన స్థల వివాదం

**మంత్రాలయం ఏప్రిల్ 3 టుడే పల్లె సాక్షి (వి.వెంకట్ రాజు)** మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలో విఆర్ఏ నాగేంద్ర భార్య లక్ష్మమ్మ మృతి తో శ్మశాన స్థల సమస్య





మళ్లీ మొదటికి వచ్చింది. గురువారం విఆర్ఏ భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో సమీపంలో ఉన్న శ్మశాన వాటికలో ఖననం చేసేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలుసుకున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు తమ ఇళ్ల ముందు పూడ్చుతున్నారని తహసీల్దార్ ఎస్ రవి దృష్టికి తీసుకొచ్చారు. ఆయన ఆదేశాల మేరకు విఆర్ఓ భీమయ్య ఎస్సై శివాంజల్ గ్రామానికి చేరుకొని ఎస్సీ సామాజిక వర్గం వారు నిర్మించుకున్న ఇళ్లకు సుమారు నూటయాభై అడుగుల దూరంలో ఆమె మృత దేహాన్ని పూడ్చి సమస్యను తాత్కాలికంగా పూర్తి చేశారు. విఆర్ఓ నిర్వాకం వల్లే మళ్లీ శవాన్ని పూడ్చకుండా అడ్డుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అయితే గ్రామంలో ఎవరు చనిపోయినా అధికారులు పోలీసుల సమక్షంలో ఖననం చేయాల్సిన దుస్థితి నెలకొందని దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోరంబోకు స్థలంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇచ్చి సమస్యగా మార్చారని విఆర్ఓ తప్పిదం వల్ల ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. తహసీల్దార్ ఎస్ రవి,ఎస్సై శివాంజల్, విఆర్ఓ భీమయ్య సాక్షిగా మృతదేహాన్ని ఖననం చేసి ప్రస్తుతానికి సమస్యను పరిష్కరించారు. గతంలో కూడా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కూడా శ్మశాన స్థల వివాదం స్పందించి సమస్య పరిష్కారం అయ్యే వరకు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారని ఆయన ఆదేశాలు కూడా విఆర్ఓ బేఖాతరు చేశారని ఇలాంటి అధికారుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## బద్వేలు అసెంబ్లీ రైట్ టు ఫోరం ఫర్
# ఆర్టీఐ కన్వీనర్‌గా కిషోర్ కుమార్



**బద్వేలు, ఏప్రిల్,3 పల్లె సాక్షి ప్రతినిధి** రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ గా గుమ్మల్ల కిషోర్ కుమార్ ను నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ ఆశయాలు,సిద్ధాంతాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు .నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు తనవంతు కృషి చేయాలని ఆదేశిస్తూ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బద్వేలు అసెంబ్లీ కన్వీనర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ అవినీతిరహిత సమాజం కోసం తనవంతు కష్టపడి పనిచేస్తానని,సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని చట్టాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సాయశక్తులా కృషి చేస్తామన్నారు.

# వైయస్సార్ కడప జిల్లాలో వర్షం


**కడప బ్యూరో, ఏప్రిల్ 03 పల్లె సాక్షి** కడప నగరంలో గురువారం మధ్యాహ్నం ఉన్నట్లుండి భారీ వర్షం కురిసింది. ఉన్నట్లుండి ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై



ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో రోడ్లపై వర్షపు నీరు ప్రవహించింది. గత నెల నుండి ఉక్కపోతతో అల్లాడిన జనానికి ఈ వర్షపు జల్లుల నుండి కొంతమేర నగర ప్రజలు ఉపశమనం పొందుతున్నారు .

# చిన్నారులను ఆశీర్వదించిన- భార్గవరెడ్డి

**నకరికల్లు ఏప్రిల్ 3,పల్లె సాక్షి,** మండల కేంద్రంలోని వైకాపా నాయకులు పఠాన్ కరీంసా సైదాబీ, గార్ల కుమారుడు బాబు సుభాని కుమార్తె షాహీన కరిష్మా గార్ల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమం మండల కేంద్రంలో ఘనంగా



జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా సత్తెనపల్లి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుదీర్ భార్గవరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి వైస్ ఎంపీపీ భాష వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్, అర్బన్ సీఐ, ఎస్ఐ చేతుల మీదుగా
# మంచినీటి చలివేంద్రం ప్రారంభోత్సవం

**బద్వేలు, ఏప్రిల్ 03 పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద గురువారం శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ



ఆంజనేయస్వామి దేవాలయం ఆధ్వర్యంలో 6,వ సంవత్సరం ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ వాకమల నర్సింహారెడ్డి, అర్బన్ సీఐ రాజగోపాల్,ఎస్ఐ సత్యనారాయణ, టిడిపి జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కనుమరుల పూటీ ప్రసాద్, ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావు, తుమ్మలపెంట సురేష్, ఎపియుడబ్ల్యుజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, లకిడి విజయభాస్కర్ చేతుల మీదుగా మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసారు. మంచినీటి చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా కీర్తిశేషులు వల్లంకొండు సుబ్బరాయుడు, కీర్తిశేషులు నారాయణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు వల్లంకొండు వెంకటరమణ వార్త విలేకరి సహకారంతో పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వంకలు వాగులు కబ్జాకు గురి అవుతున్న
# పట్టించుకోని అధికారులు

**వెల్దుర్తి ఏప్రిల్ 3 పల్లె సాక్షి)** మండల పరిధి వెల్దుర్తిలో రాములకోట రోడ్ లో ఉన్న వంక వాగులు కబ్జాకు గురవుతున్న పట్టించుకోని అధికారులు ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న చూసి చూడంగానే వివరిస్తున్న అధికారులు వంక అంతా కబ్జా చేసుకుని ఇల్లు కడుతున్న పట్టించుకోని రెవిన్యూ శాఖ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు రోజు రోజుకు వంక అంతా కబ్జాకు గురి అవుతున్న చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు రాబోవు తరాలకు సెంటు కూడా ప్రభుత్వ భూమి వంకలు వాగులు ఉండవు జిల్లా అధికారులు అయినా పట్టించుకోని కబ్జాల నుంచి ప్రభుత్వ ఆస్తులను వంకలు వాగులను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసిన పట్టించుకోని కబ్జాదారులు ఇప్పటికైనా అధికారులు మేలుకోవాలని ప్రజలు తెలుపుతున్నారు

## మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులను
# రెగ్యులర్ చేయాలి

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 3 పల్లె సాక్షి** మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి గారికి కార్మికులు లేఖలు సిఐటియు ఎమ్మిగనూరు పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు సిఐడియూ ఆధ్వర్యంలో గురువారం మాస్టర్ సమయంలో సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కే ఇస్మాయిల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను



రెగ్యులర్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం వచ్చి 9 మాసాలైనా కార్మికుల గురించి పట్టించుకోవడంలేదని తెలిపారు ఆరు 3 2025 తేదీన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం అప్కస్ రద్దు చేస్తామని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తామని తీర్మానం చేయడం జరిగింది ఈ తీర్మాన్ని సిఐటియు వ్యతిరేకిస్తూ ఆందోళన చేసింది ప్రస్తుత పరిస్థితుల్లో మున్సిపల్ కాంటాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత భయాందోళనలు కలిగిందని తెలిపారు మున్సిపల్ శాఖ మంత్రి తక్షణమే చొరవ తీసుకొని అప్కాసును కొనసాగించాలని కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని కారుణ్య పోస్టులను భర్తీ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పి.ఆర్.సి ఇవ్వాలని గ్రాట్యుటీ పెన్షన్ ఇవ్వాలని తదితర సమస్యలను మున్సిపల్ శాఖ మంత్రి చొరవ తీసుకొని సిఐటియు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులను చర్చలకు పిలిపించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి గారికి కార్మికులు సామూహికంగా లేఖలు పంపడం జరిగింది ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి మునీంద్ర కే కాజా బోరు భాష బి రంగస్వామి సల్మాన్ దేవ మాత పల్లవి రాజు కార్మికులు పాల్గొన్నారు

## ఇంటి పన్నులు చెల్లించి...
# గ్రామ పంచాయతీకి సహకరించండి...

**హొళగుంద, ఏప్రిల్ 3,పల్లె సాక్షి** మేజర్ గ్రామపంచాయతీ హొళగుంద పరిధిలోని ప్రజలు తమ ఇంటి పన్నులు,నీటి పన్నులు, ఇతర లైసెన్స్ పన్నులు సకాలంలో చెల్లించి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీకి సంబంధించి ప్రతి ఏటా చెల్లించాల్సిన పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించాలని అన్నారు. ప్రజలు చెల్లించిన నగదుకు తగిన రశీదు తప్పనిసరిగా పొందాలని అన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నీటి పన్నులకు సంబంధించి గ్రామపంచాయతీ అధికారులను నిర్దేశించిన నగదును చెల్లించాలని ఆయన కోరారు. అదేవిధంగా కొత్త ఇంటి నిర్మాణాల కొరకు పంచాయతీ కార్యాలయంలో తప్పనిసరిగా అనుమతి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com